

# మనం

చిత్తూరు | తిరుపతి

సోమవారం 2 ఫిబ్రవరి 2026

6 పేజీలు




కుప్పం నియోజకవర్గ కార్యకర్తలతో

# ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షా సమావేశం







- మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 3 ఏళ్లు అయిన సందర్భంగా రూపొందించిన పాటను విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- కుప్పం నియోజకవర్గంలో 150 చెరువులను నింపినందుకు సమావేశంలో సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ శ్రీకాంత్

శాంతిపురం మండలం ఫిబ్రవరి 1 మనం న్యూస్" కుప్పం నియోజకవర్గ మూడు రోజుల పర్యటనలు భాగంగా నియోజవర్గ పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కుప్పంలో 100 శాతం స్ట్రైక్ రేట్ తో పని చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలిపారు.అనంతరం చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి మాట్లాడుతూ నేను చేసిన పనిని గుర్తించి తనకు పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపి,కుప్పంలో ఉంటే పేదరికం ఉండదనే రీతిలో సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారన్నారు.ఫ్లెక్సీలు కట్టకున్నా... బ్యానర్లు వేయకున్నా పార్టీ కోసం పని చేసిన తన కష్టాన్ని అధినాయకత్వం గుర్తించిందంటూ షణ్ముఖ రెడ్డిభావోద్వేగం తో తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...గతం లోనూ.. ఇప్పుడు కుప్పంలో ప్రారంభించిన కార్యక్రమాలనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నాం.కార్యకర్తలు కష్టపడి, నిబద్ధతతో పని చేయడంతో షణ్ముఖ రెడ్డికి పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాను.నిన్నటి వరకు షణ్ముఖ రెడ్డి సామాన్య కార్యకర్త... నేడు పార్లమెంట్ అధ్యక్షుడు.తెలుగు దేశం పార్టీ జెండా భుజాన మోసి గెలిచే వరకు పని చేయడం టీడీపీ కార్యకర్తలకు అలవాటు.ఎన్ని ఇబ్బందులు వచ్చినా...సంక్షోభాలు వచ్చినా టీడీపీ కాబట్టే నిలదొక్కుకోగలిగింది.చరిత్రలో ఎప్పుడూ రానంత మెజార్టీ కూటమికి, టీడీపీకి వచ్చింది.వైసీపీ ప్రతిపక్ష హోదాకు దరిదాపుల్లోకి కూడా రాలేకపోయింది.ప్రజలతో ఉంటే ఇలాంటి గెలుపు సాధ్యమవుతుంది.2028 నాటికి నా రాజకీయ జీవితం 50 ఏళ్లకు చేరుతుంది.అభివృద్ధికి పునాదులు వేసింది.. వేసేది టీడీపీనే... విజన్-2020తో ఇది నిరూపితమైంది.ప్రజల భవిష్యత్... ప్రజల సంక్షేమం కోసమే నా ఆలోచనలు. పార్టీని బలోపేతం చేసిన వాళ్లను వెతుక్కుని వచ్చి దండ వేసి గౌరవిస్తాను. ఒకే సీజన్లో హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తెచ్చాం. హంద్రీ-నీవా ద్వారా నీళ్లు రాకుంటే... కుప్పం నియోజకవర్గంలో ఇబ్బందులు వచ్చేవిభారత దేశానికి అమరావతి లాంటి కొత్త నగరాలు అవసరమని ఆర్థిక సర్వేలో చెప్పారు.రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పాం.. చేసి చూపించాం.దేశంలోనే ఉద్యాన ఉత్పత్తులకు రాయలసీమ మొదటి స్థానంలో ఉంది.సీమలో ఉద్యాన రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.నిర్మొహమాటంగా మాట్లాడతా... వాస్తవాలు చెబుతా... తప్పులు సరి చేసుకోమని సూచిస్తా... అప్పటికీ మారకుంటే నమస్కారం పెడతాను. ఎమ్మెల్యేల పని తీరు ప్రతి వారం విశ్లేషిస్తూనే ఉన్నాను. కార్యకర్తలకు, నాకు కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా ఉండేందుకు పార్టీలో కూడా టెక్నాలజీని వినియోగిస్తున్నాం.ప్రజలకు సంక్షేమం చేస్తామని ఇంటింటికి వెళ్లి చెప్పాం... ఆ సంక్షేమాన్ని అమలు చేస్తున్నప్పుడు కూడా ఇంటింటికి వెళ్లాలి.కూటమిలోని పార్టీలతో కలిసి పని చేయాలి నాయకులకు దిశా నిర్దేశం చేశారు.



కల్తీ కానందుకు సంతోషించాలా?

# ఊరూరా బ్యానర్లు వేసి రచ్చ చేయాలా?

- శ్రీవారి ఉనికినే ప్రశ్నార్థకం చేయాలనుకుంటున్నారా
- మీరు ఎవరిపై దాడి చేస్తున్నారు? శ్రీవారి పైనా?
- అంబటి, జోగి ఇళ్లపై దాడి, దగ్ధం చేసి ప్రమాదకర సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు
- భవిష్యత్తులో వాళ్లు ఊహించని స్థాయికి ఈ సంప్రదాయం వెళ్తుంది
- మీడియా సమావేశంలో మాజీ ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి



తిరుపతి ఫిబ్రవరి1మనం న్యూస్:తిరుమల నెయ్యిలో కల్తీ జరగలేదని సిట్ రిపోర్ట్ ఇచ్చినందుకు సంతోషించాల్సింది పోయి ఊరూరా బ్యానర్లు వేసి మళ్లీ మళ్లీ రచ్చ రచ్చ చేయటం మంచిదేనా? అని మాజీ ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రశ్నించారు. చంద్రగిరి నియోజక వర్గం తుమ్మలగుంటలోని తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాత్కాలిక రాజకీయ ప్రయోజనం కోసం తిరుమల ప్రసాదంలో కల్తీ జరిగిందని చంద్రబాబు ప్రభుత్వం ప్రచారం చేస్తోందన్నారు. కూటమి నేతల ప్రచారాలతో టీటీడీని భ్రష్టు పట్టించి, అసత్యపు మాటలతో శ్రీవారిని ప్రతిష్టను దెబ్బతీయటం న్యాయమా? అని ప్రశ్నించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే.. శ్రీవారి ప్రసాదంలో కల్తీ జరిగిందని, రకరకాల ప్ర చారాలతో ఎందుకు అపచారం చేస్తున్నారు. అసలు శ్రీవారి ఉనికిని ప్రశ్నించే అధికారం, అహంకారం పాలకులకు ఉండవచ్చా? ఎంతో పరమపవిత్రంగా భావించే తిరుమల లడ్డూపై ఇలాంటి ప్రచారాలు చేయటం మంచిదేనా? అసలు మీరు ఎవరిపైన దాడి చేస్తున్నారు? శ్రీవారి పైనా? అసత్యపు ఆరోపణలతో భక్తుల మనోభావాలను దెబ్బతీస్తారా? చంద్రబాబు జంతుకొవ్వు కలిసిందంటారు... లోకేష్ పందికొవ్వు, గొడ్డు కొవ్వు, చేపనూనె కలిసిందంటారు. పవన్ ఏమో కల్తీ నెయ్యితో తయారుచేసిన ప్రసాదం అయోధ్యకు పంపుతారా అంటారు? హిందువులకు అత్యంత పవిత్రమైన లడ్డులో జంతుకొవ్వు నెయ్యిలో కల్తీ జరిగిందనే ప్రచారంపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ను వేసింది. అయితే దీనిపై సుప్రీం కోర్టును ఆశ్రయించటంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విచారణను తిరస్కరించింది. సీబీఐ, సిట్ భాగస్వామ్యంతో

4లో

# ప్రభుత్వాలను ఏర్పాటు చేసే శక్తిగా బలిజ కులస్తులు





- తిరుపతిలో బలిజ భవన్ నిర్మించాలి..
- కోటి రూపాయలు ప్రకటించిన దాతలు..
- పదివేల మందికి పైగా కాపు బలిజ కులస్తుల హాజరు
- 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న బాస్

తిరుపతి ఫిబ్రవరి 01: రాష్ట్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసి, మార్పు చేసే స్థాయికి బలిజ, కాపు కులస్తులు నిర్ణయాత్మక శక్తిగా నేడు ఎదిగారని, అందరూ ఐక్యతతో మెలుగుతూ మంచి ప్రభుత్వాలు అధికారం చేపట్టే దిశగా అడుగులు వేయాలని పలువురు బలిజ, కాపు సంఘాల నేతలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో బలిజ అభ్యుదయ సేవా సమితి (బాస్) ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పదివేల మందితో మహా సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. తిరుపతిలో బలిజ భవన్ కు స్థలం కేటాయించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు దక్కిందని, ఇందులో అదు నాతన సౌకర్యాలతో బలిజ భవన నిర్మాణం కొరకు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు . ఇందుకు సంబంధించి తమ వంతుగా స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు రూ 25 లక్షలు, ఊకా విజయ్ కుమార్ రూ 25 లక్షలు, ఎడిఫై విద్యాసంస్థల అధినేత ప్రణీత్ రూ 25 లక్షలు జేబీ శ్రీనివాస్ రూ 25 లక్షలు ప్రకటించారు.

★అదే విధంగా బాస్ ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో తొలుత ఎవరైతే వ్యవస్థాపకులుగా వ్యవహరించారో వారి సంతతిని, కుటుంబ సభ్యులను వేదిక పైకి ఆహ్వానించి, మెమెంటోలు అందజేసి సాదరంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యేలు చదలవాడ కృష్ణమూర్తి, ఏ. మోహన్ మనోహర్ పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహణ బాధ్యతలను బాస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్ బాబు, ఊకా విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్లు తోట వాసుదేవ, వరప్రసాద్ తుడా మాజీ చైర్మన్ ఎన్ వి ప్రసాద్, చిత్తూరు పట్టణాభివృద్ధి సంస్థ చైర్పర్సన్ కటారి హేమలత, టీటీడీ విశ్రాంతి డిప్యూటీ ఈవో చిన్నంగారి రమణ, భాజపా నేతలు కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్, జనసేన నేతలు కిరణ్ రాయల్, కోట వినుత దీంతోపాటు పలు ఉద్యోగ వ్యాపార సంఘాల నేతలు ఆకుల సతీష్ కుమార్ పూల మోహన్, వి. పురంధర్ , తిరుపతి, చిత్తూరు, కడప అనంతపూరం, కర్నూలు జిల్లాల నుంచి విచ్చేసిన బలిజ కులస్తులు కుటుంబాల వారీగా వారు పాల్గొన్నారు. అందరికీ ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేశారు పలువురు ప్రముఖులను శాలువాలతో సన్మానించారు.



## సీఎం చంద్రబాబుపై అంబటి చేసిన వ్యాఖ్యలపై నిరసన కార్యక్రమం

- తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి

తిరుపతి రూరల్, ఫిబ్రవరి 01 (మనం న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై నిరసన సెగలు కొనసాగుతున్నాయి. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశానుసారం చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద నియోజకవర్గ తెదేపా నాయకులు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను చెప్పులు, చీపురులతో కొడుతూ దహనం చేశారు. భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిపై అవాకులు చవాకులు పేలుతున్న అంబటి రాంబాబును రాష్ట్రం నుంచే కాకుండా దేశం నుంచే బహిష్కరించాలని ఘాటుగా డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి గౌరవప్రదమైన వ్యక్తులపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని వారు మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అంబటి అహంకారానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి రాంబాబు తమ ప్రాంతానికి చెందిన వాడైతే నాలుక కోసేవాళ్లమని హెచ్చరిస్తూ, ఇలాంటి వారిని కఠినంగా శిక్షిస్తేనే వైసీపీ నాయకులకు బుద్ధి వస్తుందని చేశారు. ముఖ్యమంత్రి కి భంగం కలిగించేలా మాట్లాడితే సహించేది లేదని, భవిష్యత్తులో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ బదిలీ



తిరుమల,ఫిబ్రవరి 1,మనం న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పై ఏపీ ప్రభుత్వం బదిలీ వేటు వేసింది.ఆయన స్థానంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించే నెయ్యిలో రసాయనాల మిశ్రమం కలవడంపై సీబీఐ సిట్ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆనాడు టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాలను అనిల్ కుమార్ సింఘాల్ అమలు చేశారని లేఖలో సిట్ అధికారులు పేర్కొన్నారు. అప్పుడు, ఇప్పుడు టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్, ఆయన తర్వాత వచ్చిన ధర్మారెడ్డి, ఆర్థిక సలహాదారుడు బాలాజీలు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని సిట్ అధికారులు లేఖలో ప్రస్తావించారు. ఈ క్రమంలోనే వీరిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిట్ అధికారులు లేఖ రాశారు. దీంతో సిట్ లేఖను ప్రభుత్వం అధ్యయనం చేసి వెంటనే అనిల్ కుమార్ సింఘాల్ పై బదిలీ వేటు వేసింది.



## తిరుమలలో వైభవంగా పౌర్ణమి గరుడసేవ



తిరుమల, ఫిబ్రవరి 1, మనం న్యూస్:తిరుమలలో ఆదివారం రాత్రి మాఘ శుద్ధ పౌర్ణమి గరుడసేవ అత్యంత వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీ మలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను క టాక్షించారు. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు.ఈ వాహనసేవలో తిరుమల చిన్న జీయర్ స్వామి, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సింఘాల్ కు శ్రీవారి దర్శనం

- ఈవోగా బాధ్యతలు చేపట్టి అదనపు సి.హెచ్.వెంకయ్య చౌదరి



తిరుమల, ఫిబ్రవరి 1,మనం న్యూస్:జీవో నెం.191 ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీపై వెళ్తున్న అనిల్ కుమార్ సింఘాల్ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి ఆదివారం సాయంత్రం శ్రీవారి ఆలయంలో బాధ్యతలు అప్పగించారు. అంతకుముందు అనిల్ కుమార్ సింఘాల్ దంపతులు శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు శ్రీవారి చిత్ర పటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వైయస్సార్ పార్టీ మాజీ మంత్రిఅంబటి అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలిటిడిపి నాయకులు ధర్నా

- అంబటి దిష్టిబొమ్మ దగ్ధం
- అంబటి రాంబాబును అరెస్ట్ చేయాలని ఎస్ఐ కు వినతి పత్రం



బంగారుపాలెం ఫిబ్రవరి 1 మనం న్యూస్: వైయస్సార్ పార్టీ మాజీ మంత్రి అంబటి రాంబాబును అరెస్టు చేసి జైల్లో పెట్టాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షులు np. ధరణి నాయుడు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు జయప్రకాష్. వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని నాన్న బూతులతో తిట్టి మంచిది కాదని. ఆదివారం బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా బీసీ సెల్ మాజీ సర్పంచి మాజీ ఎంపీటీసీ. కోదండ యాదవ. మండలం ప్రచార కార్యదర్శి జనార్దన్ గౌడ్. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు తమ్ము గాని పల్లి మోహన్ నాయుడు. రవి నాయుడు. తెలుగుదేశం పార్టీ ఈడిగ సంఘం అధ్యక్షులు బుస నాగరాజు గౌడు. రాదన్న. చంద్ర నాయుడు. తగ్గువారు పల్లి మాజీ సర్పంచి అమరావతి. సింగిల్ విండో డైరెక్టర్ దేవాని. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి. జాకీర్. పలువులు తులసి పార్టీ నాయకుడు కార్యకర్తలు బెంగళూరు చెన్నై జాతర మీదగా నాలుగు రోడ్ల కూడలి సమీపున మాజీ మంత్రి అంబటి రాంబాబును దిష్టిబొమ్మను దగం చేశారు. అనంతరం అక్కడనుండి బంగారుపాలెం పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఆయన పైన కేసు నమోదు చేయాలని ఎస్సై కి వినతి పత్రాన్ని అందించారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రం కోసం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన వారిపైన నాన్నభూతులను మానుకోకపోతే భారీ ఎత్తున అంబటి రాంబాబు పై ధర్నాలు వేస్తామని తెలుగుదేశం పార్టీలు నాయకుడు హెచ్చరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మండల పార్టీnp జయప్రకాష్. జిల్లా బీసీ సెల్ యువనాయకుడు పారమెంటు సభ్యులు మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ కోదండ యాదవ. జిల్లా ఈడిగ సంఘం అధ్యక్షులు టిడిపి నాయకులు మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడు. బుస నాగరాజా గౌడ్ మన తెలుగు పార్టీ ఉపాధ్యక్షులు వైఎస్ సర్పంచి లోకనాథ నాయుడు. సింగిల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయ. లోక. పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పార్టీ కార్యాలయంలో మీడియా మిత్రులతో తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు చేపడుతుంటే అంబటి రాంబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఏ నహీనంగా మహానము తగదని అన్నారు. వాళ్లు అధినేత వైయస్సార్ పార్టీ కార్యకర్తలకు జగన్మోహన్ రెడి హీనయనగా మాట్లాడమని ఐదేళ్ల వారి ప్రభుత్వంలో ఇదేనా వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ పార్టీ నాయకులకు నేర్పించారా? ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జెసిపి శివ. గిరిబాబు. రమేష్. మాజీ సర్పంచి అమరావతి.

# శ్రీ వేంకటేశ్వర స్వామి పవిత్రతను కాపాడుకుందాం

- అధర్మ రాజకీయాలకు అడ్డుకుందాం
- రాజంపేట పార్లమెంటు టిడిపి ప్రదాన కార్యదర్శి, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్



మదనపల్లి, ఫిబ్రవరి 1,మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పన్నిన కుట్రలు బహిర్గతం కావడం,కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పవిత్ర లడ్డూ ప్రసాదం విషయంలో జరిగిన అపచారాన్ని పక్కదారి పట్టించి, రాజకీయ ప్రయోజనాల కోసం దైవాన్ని వాడుకోవడం అత్యంత నీచమైన చర్య అని రాజంపేట పార్లమెంటు టిడిపి ప్రదాన కార్యదర్శి, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కురబల కోట మండలం ముదివేడులో సిఎం చంద్రబాబునాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి రాంబాబు దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ఆదేశాల మేరకు దిష్టి బొమ్మ దగ్ధం చేసే కార్యక్రమానికి రాజంపేట పార్లమెంటు టిడిపి ప్రదాన కార్యదర్శి, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్ హజరైనారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంటు టిడిపి ప్రదాన కార్యదర్శి, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ, పవిత్ర ప్రసాదాన్ని కూడా రాజకీయాల్లోకి లాగడం ఘోరమైన తప్పు, ఇలాంటి దుర్మార్గపు రాజకీయా లను గతంలో ఏ పార్టీ కూడా చేయలేదని పేర్కొన్నారు. ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను చూసి లడ్డు అంశాన్ని డైవర్టు చేసే విధంగా సిఎం చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అంబటి రాంబాబును అడ్డు పెట్టుకుని కుల రాజకీయానికి వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి దిగడని మండిపడ్డారు. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని దినిని జీర్ణించుకోలేని వైసిపి రాష్ట్రంలో అలజడి రేపాలని చూస్తోందని ఆరోపించారు. □అంబటి రాంబాబును పోలీసులు అరెస్టు చేసిన తరువాత వైసిపికి చెందిన కాపు నాయకులు కాపు కులస్తులకు ఏదో జరుగుతోందని బహిరంగ ఆరోపణలు చేయడం వెనుక జగన్మోహన్ రెడ్డి ముందస్తు ప్రణాళిక వుందనే అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలు ప్రశాంతంగా వుండే సమయంలో కుల రాజకీయానికి వైసిపి తెర లేపిందని దీనిని ప్రతిఒక్కరూ గమనించి, సమన్వయం పాటించాలని కోరారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలు తెలుగుదేశం పార్టీ శ్రేణులను విస్మయానికి గురి చేశాయని, చట్టం ప్రకారం అంబటి రాంబాబుపై పోలీసులు కేసులు నమోదు చేయడం జరిగింద న్నారు. ఇప్పటికైన వైసిపి అధినేత ఇలాంటి నీచ రాజకీయలు చేయడం మాను కోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దటమే లక్ష్యం

- 72 లక్షల మందికి వైద్య పరీక్షలు
- సంజీవని ప్రాజెక్టు సహకారంపై త్వరలో రాష్ట్రానికి బిల్ గేట్స్ రాక
- శాంతిపురం లోని తుమ్మిశిలో ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు పరిశీలించిన సీఎం చంద్రబాబు





శాంతి పురం మండలం ఫిబ్రవరి 1 మనం న్యూస్: శాంతిపురం లోని తుమ్మిశిలో ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డు లు పరిశీలించిన సీఎం చంద్రబాబుశాంతి పురం మండ లం ఫిబ్రవరి 1 మనం న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా 72 లక్షల మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్స్ రూపొందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్ద టమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీఎం వెల్లడించారు. కుప్పం నియోజకర్గం శాంతిపురం మండలం తుమ్మిశి గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్ ను ముఖ్యమంత్రి సందర్శిం చారు. ఆ గ్రామంలోని ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను స్వయంగా పరిశీలించారు. సంజీవని ప్రాజెక్టు అమలు గురించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వివిధ అంశాలను తెలుసుకున్నారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యారోగ్య శాఖ రూపొందించిన డిజిటల్ హెల్త్ రికార్డుల ద్వారా వివిధ అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారి నుంచి సమాచారం తెలుసుకున్నారు. వారి ఆరోగ్యాన్ని మెరుగు పర్చేందుకు నిపుణులైన వైద్యులతో పాటు ఔషధాలను ఇచ్చేలా సంజీవని ప్రాజెక్టు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అత్యుత్తమ టెక్నాలజీ ద్వారా ప్రజల ఆరోగ్య అంశాలను పర్యవేక్షించేలా ఈ ప్రాజెక్టు చేపట్టామని వివరించారు. బిల్ గేట్స్ ఫౌండేషన్, టీసీఎస్ సహకారంతో ఈ డిజినెర్వ్ సెంటర్ ద్వారా ప్రతీ ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నామని తెలిపా రు. సంజీవని ప్రాజెక్టు అమలుతో పాటు మరిన్ని రంగాల్లో సహకారం అందించేందుకు త్వరలోనే బిల్ గేట్స్ రాష్ట్రానికి రానున్నారని సీఎం వివరించారు. కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన సంజీవని చిత్తూరు జిల్లాకు విస్తరించామని .. ఈ ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా కార్యా చరణ చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రుల్లో నమోదు అయిన వైద్య పరీక్షల వివరాలను డిజిటల్ గా మార్చామని అన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలను విశ్లేషించి చికిత్సలు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి నిపుణులైన వైద్యుల ద్వారా వారికి చికిత్స చేయిం చడంతో పాటు ఔషధాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. సంజీవని సేవల్ని సమర్ధంగా వినియోగించుకోవా లని సీఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కుప్పం నియోజకవర్గంలో 80 వేల మంది హెల్త్ రికార్డులను తయారు చేశామని ఆయన వెల్లడించారు. ఆరోగ్యపరమైన అంశాలపై స్కోరిం గ్వైద్య పరీక్షల అనంతరం వ్యక్తుల ఆరోగ్యానికి సంబంధించి స్కోరింగ్ కూడా ఇచ్చేలా చర్యలు చేపడతామని సీఎం వివరించారు. 42 రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. డయాబెటిస్, బీపీ, అనీమి యా, హృద్రోగం తదితర అనారోగ్య సమస్యలకు సంబంధిత వైద్య నిపుణులతో ఔషధాలను ఇప్పించటంతో పాటు ప్రజారోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. త్వరలో వైద్య సలహాల కోసం ఏఐ డాక్టర్ సేవలను కూడా అందుబా టులోకి తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిజి నెర్వ్ సెంటర్ ద్వారా ఒక్క క్లిక్ తోనే వైద్యులు రోగులకు సంబంధించిన వివరాలన్నీ తెలుసుకునేం దుకు అవకాశం ఉందన్నారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా నమో దు చేసిన తుమ్మిశి గ్రామస్థుల డిజిటల్ హెల్త్ రికార్డులను వారి ఆరోగ్య వివరాలను పరిశీలించిన ముఖ్య మంత్రి కొందరు అనీమియా లోపంతో బాధపడుతున్న మహి ళలు, ఇతర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారితో ముఖాముఖి మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. వారికి మెరుగైన చికిత్స అందించటంతో పాటు వైద్య నిపుణు ల సేవలు అందేలా చూడాలని వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. తుమ్మిశి గ్రామంలో ఇటీవల గుండెపోటు తో మృతి చెందిన ఓ వ్యక్తి కుటుంబానికి సీఎం సహాయ నిధి నుంచి రూ.3 లక్షల సాయాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారు.

# కేంద్ర బడ్జెట్ 2026–27పై తిరుపతి ఎంపీ గురుమూర్తి కామెంట్స్



తిరుపతి పిభ్రవరి 1 మనం న్యూస్ : 2026–27 ఆర్ధిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆర్ధిక క్రమశిక్షణకు ఇచ్చిన ప్రాధాన్యతను ముందుగా అభినం దిస్తున్నాను.ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో జీడీపీకి ఆర్ధిక లోటును 4.5 శాతం కంటే తక్కువకు తగ్గించి, 2026–27లో దాన్ని 4.3 శాతానికి పరిమితం చేయాలన్న కేంద్ర ప్రభుత్వ సంకల్పం ప్రశంసనీయం.మూలధన వ్యయానికి 2026–27లో రూ.12.21 లక్షల కోట్లను కేటాయించడం అభివృద్ధికి దోహదపడే చర్యగా భావిస్తున్నాను; ఖర్చులు పెంచినా ఆర్థిక లోటుపై నియంత్రణ కొనసాగించడం అభినం దనీయం.

అయితే గ్రామీణ ఆర్ధిక వ్యవస్థకు కీలకమైన ఎంఎన్ ఆర్ ఈజీఏ, జల్ జీవన్ మిషన్, ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన వంటి పథకాల కేటాయింపులు గణనీయంగా తగ్గడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఎంఎన్ ఆర్ ఈజీఏకు 2025–26లో ఖర్చవుతుందని అంచనా వేసిన రూ.88 వేల కోట్లను 2026–27లో కేవలం రూ.30 వేల కోట్లకు తగ్గించడం ద్వారా రాష్ట్రాలపై భారాన్ని మోపినట్లైంది.జల్ జీవన్ మిషన్ కు 2025–26లో బడ్జెట్ చేసిన రూ.67 వేల కోట్లలో వాస్తవంగా ఖర్చయ్యే అంచనా రూ.17 వేల కోట్లకే పరిమితం కావడం, పీఎంజీఎస్ వై కేటాయింపులు కూడా తగ్గడం వల్ల గ్రామీణ ఉపాధి, మౌలిక వసతులు దెబ్బతినే ప్రమాదం ఉంది.పోలవరం సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించి 41.15 మీటర్ల ఎంఢిడిఎల్ వరకు పూర్తి చేయడానికి 2026–27లో రూ.3,320.39 కోట్లను కేటాయించినప్ప టికీ, మొత్తం సవరించిన వ్యయం రూ.30,436.95 కోట్లుగా ఉండగా కేంద్ర గ్రాంటును రూ.12,157.53 కోట్లకే పరిమితం చేయడం రాష్ట్రంపై భారీ ఆర్ధిక భారాన్ని మోపుతోంది.దేశవ్యాప్తంగా అప్పు–జీడీపీ నిష్పత్తిని 2030–31 నాటికి 50 శాతానికి తగ్గించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అభినందనీయం.అయితే ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుత పాలనలో అప్పులు విపరీతంగా పెరిగి తరతరాలపై భారంగా మారుతున్నాయి.ఏపీఎండీసీ, ఏపీఎస్ బీసీఎల్ ద్వారా జరుగుతున్న ఆఫ్ బడ్జెట్ అప్పులు కాగ్ అభిప్రాయాలు, కేంద్ర ఆర్ధిక మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉన్నాయి.భవిష్యత్తులో రాష్ట్ర అప్పు పరిమితులు తగ్గకుండా ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై కఠినంగా పర్యవేక్షణ చేయాలని కోరుతున్నాను.గతంలో అధిక అప్పుల కారణంగా రాష్ట్రం ఎదుర్కొన్న నష్టాలు మళ్లీ పునరావృతం కాకుండా స్పష్టమైన, దృఢమైన చర్యలు అవసరం అని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

## వరదరాజుల స్వామి దేవాలయంలో మాఘమాసం సత్యనారాయణ పూజ!



పూతలపట్టు ఫిబ్రవరి 1 మనం న్యూస్:పూతల పట్టు బజారు వీధిలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వరదరాజస్వామి దేవాలయం నందు ఆదివారం ఉదయం మాఘమాసం సత్యనారాయణ పూజా కార్యక్రమం జరిగిందని ఆలయ అర్చకులు నరసింహులు తెలిపారు శ్రీదేవి భూదేవి సమేత వరదరాజ స్వామి దేవస్థానం నందు మాఘమాసము సత్యనారాయణ స్వామి పూజ జరిగింది ఉదయం నుంచి భక్తులు స్వామివారి దర్శనం కోసం అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు శ్రీదేవి భూదేవి సమేత వరదరాదుల స్వామికి అర్చనలు అభిషేకం నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు

## రోడ్డుప్రమాదంలో తమిళనాడు భక్తునికి తీవ్ర గాయాలు:!



పూతలపట్టు ఫిబ్రవరి1 మనం న్యూస్: పూతలపట్టు మండలం రంగంపేట క్రాస్ వద్ద ఆదివారం ఉదయం తెల్లవారి జామున రోడ్డు ప్రమాదం జరిగింది తమిళనాడు రాష్ట్రంలో చెందిన కొంతమంది వెంకటేశ్వర స్వామి మాల ధరించుకుని తిరుమల కొండకి నడిచి వెళ్తూ ఉండగా వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది సమాచారాన్ని స్థానికులు పూతల పుట్టు పోలీసులకు సమాచారం అందించారుఈ మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం చిత్తూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం పూర్తి వివరాలు అందవలసి ఉంది

## నరివేపానికొండ కు గిరి వలయం



సోమల ఫిబ్రవరి 1 మనం న్యూస్: సోమలలో మాఘ పౌర్ణమి పురస్కరించు కుని నరివేపానికొండ కు గిరి వలయం నిర్వహించారు. మండల నలుమూలల నుంచి భక్తులు తిరుపతి పుంగనూరు ప్రధాన రహదారిలోని బంగారు తిరుత్తని వద్ద వెలిసిన శ్రీ నీలా భూదేవి సమేత పరుష వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ తొలి పూజలు నిర్వహించి గోవింద నామస్మర ణలను చేస్తూ నరి వేపాని కొండ ఈశాన్య మూలకు వెళ్లారు. అక్కడ నుంచి అష్టది క్పాలకు పూజలు చేసి భజనలు చేస్తూ గిరి వలయం నిర్వహించారు. మార్గ మధ్యలో వినాయక స్వామి ఆలయం శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయం మల్లీశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు.అశేషంగా భక్తులు తరలి రావడంతో నిర్వాహకులు అన్నప్రసాదం వితరణ చేశారు. శ్రీనిలా భూదేవి సమేత పరుష వెంకటేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం పూజల అనంతరం స్వామివారికి చేసిన ప్రత్యేక అలంకరణ లు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ పూజ కార్యక్రమాన్ని ప్రధాన అర్చకులు పాగొండ వేణుగోపాల్ నిర్వహించారు.

## మాజీ మంత్రి అబంటి రాంబాబు వ్యాఖ్యలపై ఖండించిన పుత్తూరు ముస్లీమ్ మైనారిటీలు



పుత్తూరు ఫిబ్రవరి 1 మనం న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత అనుచిత మైనవి, బాధ్యతారాహిత్యమైనవి..ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిని అసభ్య పదజాలంతో దూషించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం..రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలి... ఆ హద్దులు దాటితే ప్రజలు సహించరు..అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలి..ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి వ్యక్తిత్వాన్ని కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము..నగరి నియోజకవర్గం ముస్లిం మైనారిటీ సెల్ సభ్యులు.నగరి నియోజక వర్గ టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు A. రఫీ అహ్మద్,గేట్ పుత్తూరు మసీదు మస్జిద్ ఏ ముఖద్దస్ ముతవల్లి మహమ్మద్ గౌస్ , నగరి నియోజకవర్గ మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఎద్దుల హుస్సేన్ నగరి నియోజకవర్గ అధికార ప్రతినిధి చాను, చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కే. షబ్బర్ , నగరి నియోజకవర్గం టిడిపి తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ S. హమీద్ భాష,యూనిస్...ఉన్నారు.

## భక్త మల్లారెడ్డి గ్లోబుల్ ఫౌండేషన్ 9వ వార్షికోత్సవానికి పోటెత్తిన రెడ్డి సంఘం సభ్యులు.





పీలేరు ఫిబ్రవరి 1 మనం న్యూస్: భక్త మల్లారెడ్డి ఫౌండేషన్ 9వ వార్షికోత్సవం పురస్కరించుకొని పీలేరు నియోజకవర్గ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం సుమారు 20 కారులతో రెడ్డి సంఘం సభ్యులు కలికిరి ధరణి హోటల్ నుండి కార్ల ర్యాలీ ప్రారంభించి రెడ్డి పాటలతోడిజె సౌండ్ ల మధ్య కలికిరిపట్టణ పురవీధుల్లో ర్యాలీగా శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం నుండి పీలేరు పురవీధుల్లో పట్టణంలో ఊరేగింపుగా తిరుపతి శివారు ప్రాంతం తూకివాకంలో కన్వెన్షన్ సెంటర్లుజరిగే సమావేశానికి హాజరై రెడ్డి సంఘం వారు సంయుక్తంగా ఫౌండర్ సుమతీ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి దుశాలవాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కుటుంబ సభ్యులందరూ ఐకమత్యంగా ఉంటూ ఏ సమస్య వచ్చినా కలిసికట్టుగా ఎదుర్కొనే విధంగా కలిసిమెలిసి ఉండాలని రెడ్డి అంటే ఒక వైబ్రేషన్ అని రెడ్డి కులస్తుల్లో కూడా మేధావులు సామాజికవేత్తలు రాజకీయ నాయకులు రైతులు వ్యాపారస్తులు తత్వవేత్తలు విద్యావంతులు ఉన్నారని రెడ్డి అని ధైర్యంగా చెప్పుకునే మనసు ప్రతి ఒక్కరికి ఉండాలని మిగతా కులస్తులను చులకనగా కించపరిచే విధంగా ఏనాడు ప్రవర్తించలేదని రెడ్డి కులస్తులలో మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి యోగివేమన భక్తమల్లారెడ్డి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులు రెడ్డి సంఘంలో పేరు ప్రఖ్యాతలుగాంచిన వారిని అన్నారు రెడ్డి సంఘం వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి శ్రీనివాసరెడ్డి తాతిరెడ్డి శేషాద్రి రెడ్డి, దామోదర్ రెడ్డి జయరాం రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఒకటో తారీకు ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెంచన్లు పంపిణీ.

▪ గోళ్ల కిషోర్ నాయుడు.

పీలేరు ఫిబ్రవరి 1 మనం న్యూస్: ఒకటో తారీకు ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ చేస్తున్న కూటమి ప్రభుత్వం అనిదొడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పీలేరు ఏఎంసి డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు అన్నారు.దొడ్డిపల్లి గ్రామపంచాయతీలో సుమారు వృద్ధాప్య వితంతు వికలాంగ పింఛన్లు పంపిణీ చేసి ఎన్నికల హామీలో ప్రజలకు ఇచ్చిన మాటలను నెరవేర్చుకున్న ఏకైక ప్రభుత్వం, ఏకైక నాయకుడు ఉమ్మడి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఇచ్చిన మాట మీద నిలబడి పెన్షన్లు పెంచిన ఘనతకూడా నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఉగాదికి ఇల్లు లేని ప్రతి పేదవాడికి గృహవసతి కల్పిస్తున్న ప్రభుత్వం ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజల అదరాభిమానాలు చూరగొంటున్నారనిప్రభుత్వం రాష్ట్ర సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి దక్కేలా కృషి చేస్తున్న ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని దొడ్డిపల్లి గ్రామపంచాయతీకి సంబంధించి 511 పింఛన్లు పంపిణీ పూర్తి చేసి వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూస్తే ప్రభుత్వం పేదవాడు కోసం ఏ విధంగా కృషి చేస్తుందో అర్థం అవుతుందని విమర్శించే వాళ్లు సైతం ప్రశంసించేలా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

## అంబటి రాంబాబు అసలు నువ్వు మనిషివేనా?

▪ రాజకీయాల్లో ఉన్న ప్రతి రాజకీయ నాయకుడు, రాజకీయాలకు సంబంధం లేని ప్రతి పౌరుడూ రాంబాబు వ్యాఖ్యలు చూసి సిగ్గుపడుతున్నారు

▪ అంబటి దురహంకార వ్యాఖ్యలపై పుత్తూరు పట్టణ టీడీపీ నాయకుల ఆగ్రహం




పుత్తూరు ఫిబ్రవరి 1 మనం న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిని వ్యక్తిగతంగా విమర్శించిన అంబటి రాంబాబుని ఎవరూ ఒక మనిషిలా చూడటం లేదని పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు జి.జీవరత్నం నాయుడు ప్రధానకార్యదర్శి ఎన్.ఎస్.ధనపాల్ ఆగ్రహం వ్యక్యం చేశారు. అంబటి రాంబాబు వ్యాఖ్యల నేపథ్యంలో వారు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కన్నెర్ర చేస్తే పరిణామాలు నేరుగా ఉంటాయని టిడిపి నాయకులు పేర్కొన్నారురాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజంగా ఉంటాయన్నారు.గతంలో కూడా వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నాయకులను ఇష్టానుసారం దూషించారన్నారు.ఆరోజే జగన్ వీటిని ఖండించి ఉంటే.రాంబాబు లాంటి వారు ఇంత బరితెగించి మాట్లాడి ఉండే వారు కాదన్నారు. ఆయన వ్యాఖ్యలు కనీసం కుటుంబసభ్యులైనా హర్షిస్తారా అని నిలదీశారు. అంబటి రాంబాబు తీరును రాష్ట్రంలో తెలుగుదేశం శ్రేణులు, ప్రజలు చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.

## కోలాట బృందానికి దుస్తుల వితరణ



సోమల ఫిబ్రవరి 1 మనం న్యూస్:సోమల శిరిడి సాయి ఆలయం వద్ద కోలాట నేర్చుకుంటున్న బృందానికి తిరుపతికి చెందిన సిద్దయ్య పుష్ప దంపతులు దుస్తులు విరాళంగా శనివారం రాత్రి అందజేశారు. నెలరోజులుగా సోమలకు చెందిన మహిళలు యువకులు శివసాయి కోలాట బృందముగా ఏర్పడి పేటూరు గ్రామానికి చెందిన గురువుచే శిక్షణ పొందుతున్నారు. ఈ క్రమంలో బృందానికి తమ వంతు సహాయముగా బట్టలను తీసి ఇచ్చారు. అలాగే సోమల మాజీ సర్పంచ్ శ్రీరాములు తమ వంతు సహాయంగా 7 వేల విలువచేసే డాల్బీ సౌండ్ సిస్టం విరాళంగా అందజేశారు. శిక్షణ పూర్తి కానున్న నేపథ్యంలో త్వరలోనే ఆలయం వద్ద గజ్జ పూజ నిర్వహించనున్నట్లు బృందం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయిబాబా ఆలయ ప్రధాన కార్యదర్శి పెద్ద సంజీవి గారి నాగరాజ కోశాధికారి కామిరెడ్డి మల్లికార్జునరెడ్డి కమిటీ సభ్యులు పాయల జగన్మోహన్ వరదం మహేంద్ర బాబు శ్రీరాములు పిఎస్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి ఊత మిచ్చిన భూజానికి గుర్తింపు..!!

▪ నమ్మకానికి పెద్దపీట



కురబలకోట, ఫిబ్రవరి 1, మనం న్యూస్ : పార్టీ కోసం కష్టపడే వారికి పెద్ద పీట వేయడం జరుగుతుందని జడ్పిటిసి బైసాని జ్యోతి, వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు, మండల క్రియాశీల నాయకులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కురబలకోటలో ఆదివారం గ్రామ కమిటీ ఎంపికకు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం కష్టపడుతున్న బి. రాజశేఖర్ ను గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురబలకోట రాజశేఖర్ పార్టీ కోసం నాయకుల వెన్నంటి వుంటూ అహర్నిశలు పాటుపడ్డారు. పెద్దిరెడ్డి కుటుంబానికి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారనాథరెడ్డికి నమ్మిన బంటుగా, మండల కీలక నేత బైసాని చంద్రశేఖర్ రెడ్డికి అనుచరుడిగా, అనుంగు శిష్యుడిగానే కాకుండా నీడలా ఉంటూ వెన్నంటి నడుస్తున్నారు. ఇద్దరు మనుషులు వేరైనప్పటికి మనసు ఒక్కటేలా దశాబ్దాలుగా కలిసి ప్రయాణం చేస్తున్నారు. ఇతను ఉంటే అతను ఉంటాడు అతను ఉంటే ఇతను ఉంటాడన్న పేరు వుంది. అపూర్వ జంటగా ప్రత్యేక గుర్తింపు వుంది. బైసాని కుటుంబం కూడా ఇతన్ని సొంత ఇంటి మనిషిగా చూసుకుంటున్నారు. వైసీపీ పార్టీ ఆవిర్భావం కాకముందు నుండి..నాయకులు ఎవరూ లేనప్పటి నుండి కూడా రాజశేఖర్ పెద్దిరెడ్డి కుటుంబానికి వీర విధేయుడిగా నమ్మకస్తుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. వారి సేవకుడిగా మసులుకుంటున్నారు. వారి వద్ద ఇతనికి ప్రత్యేక గుర్తింపు కూడా ఉంది. పార్టీ పనులు, వ్యవహారాలు తెర వెనుక సైలెంట్ గా చేయడంలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా బైసాని చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసేవారిని పార్టీ ఎప్పుడూ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు వద్దన్నా వరిస్తాయన్నారు. పార్టీని మోసిన భూజాలకు పదవులే గౌరవమన్నారు. క్షేత్ర స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికే గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలను వేయడం జరుగుతోందన్నారు. అనుబంధ కమిటీలతో పార్టీ మరింత దుర్భేద్యంగా మారుతుందన్నారు. కలసికట్టుగా కష్టపడి మళ్ళీ జగన్ ను ముఖ్య మంత్రిగా చేసుకోవాలన్నారు.



## మాఘ పూర్ణిమ రోజు వేమన పద్యాలలో ఇమిడి ఉన్న ఆధ్యాత్మిక జ్ఞానం పై ప్రచారం

రామకుప్పం( ఫిబ్రవరి01) మనం న్యూస్: త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు చిత్తూరు జిల్లా, రామకుప్పం మండలం లోని భూమండలాపురం, రెడ్డివారిపల్లె గ్రామాల్లో,గురువు గారు వ్రాసిన వేమన గారి పద్య వివరణ కలిగిన "నిగూఢ తత్వార్థ బోధిని " గ్రంథం", త్రైత సిద్ధాంత భగవద్గీత" అనుబంధ గ్రంథముల ప్రచారం జరిగింది.వేమన పద్యం వేయి విధములు అర్ధాలు అమరి ఉండవచ్చు కానీ శోధించి చూస్తే అంతా ఆత్మ జ్ఞానమే ఉంటుంది అని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు తెలిపారు.సృష్టి లో అందరికీ వర్తించే లా వేమన తన పద్యాల లో దైవ జ్ఞానం ను ఉంచడమే కాక ★అప్పటి పరిస్థితికి తగినట్లు రెడ్డి కులం లో పుట్టిన వారందరికీ యోగి వేమన తన పద్యాలను ప్రాచుర్యం చేసే బాధ్యతను రెడ్ల కు అప్పగించడం జరిగిందికానీ దురదృష్ట వశాత్తూ సాక్షాత్తు దైవాంశ ఐన వేమన గానీ ఆయన యొక్క పద్యాలు గానీ ప్రజల్లో అంతగా వ్యాప్తి చెందలేక పోయెనువేమన సాక్షాత్తు దేవుడే అని తెలుసుకోలేక పోయారు ఇక పై వేమన యొక్క జ్ఞానం అందరిలో గొప్పగా తీసుకు వెళ్లాలని సదుద్దేశం తో , పరమ భక్తి భావం తో ఈ ప్రచార కార్యక్రమం ఈరోజు చేయడం జరిగిందికార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- కుప్పం కమిటీ అధ్యక్షులు, సభ్యులు కృష్ణ ,ప్రకాష్, శరవణ, దేవరాజు, నాగరాజు, చందు, ఇందిరా, వాణి, వెంకటలక్ష్మి, కళ్యాణి లు పాల్గొన్నారు

## మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు



బంగారుపాలెం ఫిబ్రవరి 1 మనం న్యూస్. వైయస్సార్ పార్టీ పెద్దాయన మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన ఆదివారం తిరుపతిలో ఆయన నివాసం లో మాజీ జెడ్పీ చైర్మన్ రాష్ట్ర పాల ఏకరి విభాగ అధ్యక్షులు ఎం బి కుమార్ రాజా. సర్పంచుల సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం. వైయస్సార్ పార్టీ యువ నాయకుడు తుమ్మకుప్పం సర్పంచి తనయుడు మంజు. కొత్తపల్లి వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు మహేంద్ర. తగువారు పల్లి వైఎస్ఆర్ పార్టీ రఘు. మొగిలి వారి పల్లి సర్పంచి శ్రీనివాసులు. రవి. పలు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తిరుపతి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నివాసం వద్దకు ఆయన కలిసి పూతలపట్టు నియోజకవర్గ విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైసీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబును వెంటనే అరెస్టు చేయాలి... టిడిపి మండల అధ్యక్షుడు. యన్ పీ .ధరణి ప్రసాద్...



బంగారుపాలెం ఫిబ్రవరి 1 మనం న్యూస్: గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు నోటికొచ్చినట్లు మాట్లాడడం దారుణమని బంగారు పాలెం మండల టిడిపి అధ్యక్షుడు యన్ పీ. ధరణి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారంమీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రిగా ఉండి సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడడం ఆయన అహంకారానికి నిదర్శనమని. అంబటి రాంబాబు తో పాటు మరి కొంతమంది వైసీపీ నేతలు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఇలాంటి వారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోరారు.. పోలీసులు తగు చర్యలు తీసుకోకపోతే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే రామ్ అంబటి రాంబాబుకు తమ శైలిలో బుద్ధి చెప్తామని గట్టిగా హెచ్చరించారు

## సాంప్రదాయ కళల ద్వారానే సాంస్కృతిక వారసత్వం.

▪ అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ లత.



తిరుపతి ఫిబ్రవరి 1 చిన్నారులకు సంగీతం, నాట్యం వంటి సంప్రదాయ కళలను నేర్పించడం ద్వారా మనదైన సాంస్కృతిక వారసత్వాన్ని మనం కాపాడుకోగలమని టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సి.లత పేర్కొన్నారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ సౌజన్యంతో పరిహార సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రామచంద్ర పుష్కరిణిలో నిర్వహించిన సంగీత లహరి కార్యక్రమంలో ముఖ్య అతిధులు అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సి.లత, వ్యాపారవేత్త కె. రాధాకృష్ణ వర్మ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భావితరాల వారికి మన సాంస్కృతిక వారసత్వాన్ని అందించడానికి చిన్నారులకు తప్పనిసరిగా మన కళలను నేర్పించాలని సూచించారు. కళా నైపుణ్యం కలిగిన చిన్నారులకు అన్నమాచార్య ప్రాజెక్టు ద్వారా నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలో అవకాశం కల్పిస్తామని చెప్పారు.కళల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు మనోవికాసం కూడా సాధ్యమవుతుందని చెప్పారు.సంగీత లహరి కార్యక్రమంలో మొదటగా హైదరాబాద్ కు చెందిన కుమారి అనఘ శ్రీ గాత్రకచేరి అనంతరం జై శేషాచలపతి బృందం నిర్వహించిన వాద్య విన్యాసం ఆహుతులను ఆద్యంతం ఆకట్టుకుంది. కళాకారులను సంస్థ పక్షాన డాక్టర్ లత ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కృష్ణ సింధూజ, టీటీడీ బ్రాడ్ కాస్ట్ ఏ ఇ మల్లం విజయకుమార్ రెడ్డి, పరిహార సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి.చక్రపాణి, గాత్ర కళాకారుడు డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ శక్తి క్షేత్రంబోయకొండపై భక్తుల రద్దీ సాధారణం.



చౌడేపల్లి ఫిబ్రవరి 1 మనం న్యూస్: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ సాధారణంగా కనిపించింది రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడు నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు కొండ దినాన్ని పురస్కరించుకొని ఉదయాన్నే ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో విషెస్ అభిషేకము అలంకరణ నిర్వహించారు మధ్యాహ్నం వరకు క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి ఆలయ ఈవో ఉపక కమిషన్ ఏకాంబరం అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు



## సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబును కఠినంగా శిక్షించాలి.

▪ సి రామాపురంలో మాజీ మంత్రి అంబాటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం.

రామచంద్రపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకుడు ,మాజీ మంత్రి అంబటి రాంబాబు ను కఠినంగా శిక్షించాలని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కే నరసింహారెడ్డి , కే ధనంజయ రెడ్డి, కే రామిరెడ్డిలు డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం సీఎం చంద్రబాబు నాయుడు పై రాంబాబు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని చుట్టుగుంట రామాపురంలో కూటమి పార్టీల నాయకులు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. టిడిపి నాయకులు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ దహనం చేశారు. వైఎస్ఆర్సిపి, అంబటి కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అంబటి అహంకారానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని, భవిష్యత్తులో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, ముద్దుకృష్ణారెడ్డి, వెంకీ, రంజిత్ కుమార్, చెరుకుల రవికుమార్, డి హరి ప్రసాద్, జి సుబ్రహ్మణ్యం రెడ్డి, రాజారెడ్డి, మోహన్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాగు పరంబోకు స్థలంలో కబ్జాకు యత్నం.

▪ రైతు పొలాలకు వెళ్లే దారి మూసివేత.



రామచంద్రాపురం: మండలంలోని సి రామాపురం - రామచంద్రపురం రాష్ట్ర రహదారికి ఆనుకుని ఉన్న వాగు పరంబోకు( ప్రభుత్వ భూమి) కబ్జాకు యత్నం. ఆపై రైతుల పొలాలకు, నివాస గృహాలకు వెళ్లే దారి మూసివేత సంఘటన శనివారం చోటుచేసుకుంది. శ్రీరామాపురం గ్రామ రెవెన్యూ లెక్క దాఖలాలోని సర్వే నెంబర్ 139 లో వాగు పరంబోకు స్థలం ఉంది. ప్రధాన రహదారిగా అనుకుని ఉండటం వల్ల కొంతమంది కబ్జాదారులు దానిపై కన్నేసి కబ్జాకు ప్రయత్నం చేస్తున్నారు. ఆ వాగు పరంబోకు స్థలం విలువ సుమారు కోటి రూపాయల విలువ చేస్తుంది. ఈ వ్యవహారంపై సి రామాపురం గ్రామానికి చెందిన రైతులు తహశీల్దార్ యు మధుసూదన్ రావుకు ఫిర్యాదు చేసి వాగు పరంబోకు స్థలం కబ్జా కాకుండా కాపాడాలని..... పొలాలకు, నివాస గృహాలకు దారి సౌకర్యం కల్పించాలని కోరారు. కబ్జాదారులు దారి మూసివేయడంతో రైతులకు, నివాస గృహాల ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నది.. ఎన్నో ఏళ్లుగా ఉన్న దారిని మూసివేసిన వారిపై చర్యలు తీసుకుని దారి సౌకర్యం కల్పించాలని రైతుల కోరుతున్నారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ మధుసూదన్ రావు స్పందించి మండల డిప్యూటీ తరుణ్ సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

## విద్వేషాలు రేపుతున్న అంబటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

▪ టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్ ,కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ డిమాండ్

▪ తిరుపతి ఈస్ట్ పీఎస్ లో సంయుక్తంగా ఫిర్యాదు



తిరుపతి, ఫిబ్రవరి 01 మనం న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ విద్వేషాలను రేపుతున్న మాజీ మంత్రి అంబటి రాంబాబుపై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ సంయుక్తంగా కలిసి తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ రాజ్యాంగ పదవిలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వ్యక్తిగత దూషణలు, అసభ్యకర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అంబటిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మీడియా సాక్షిగా బహిరంగంగా తీవ్ర అసభ్యపదజాలంతో మాట్లాడిన అంబటి రాంబాబు ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా, ప్రజాస్వామ్య వ్యవస్థతోపాటు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసేలా అంబటి కుట్రలు చేస్తున్నారని వివరించారు. సామాజిక శాంతి భద్రతలకు ముప్పు కలిగించేలా వ్యవహరిస్తున్న అంబటి రాంబాబు కాపుల పరువు తీస్తున్నాడంటూ పలువురు కాపు నాయకులు ఈ సందర్భంగా అంబటిపై ధ్వజమెత్తాము. అంబటి కాపు నాయకుడు కాదని, రసిక కారుడు అని దుయ్యబట్టారు. రాజకీయ కోణంతో కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడే దృష్టితో అంబటిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలన్నారు. ఈ విషయంలో పోలీస్ శాఖ తక్షణ చర్యలు తీసుకోకపోతే హైకోర్టు, ఎన్నికల సంఘం వరకు విషయాన్ని తీసుకెళ్తామని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు వెంకటేష్ నాయుడు,నాగార్జున,సోము,జ్ఞానేష్, రఘు, ప్రశాంత్ సాయి,వికాస్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బలిజ భవన్ ను నిర్మిస్తాం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి, ఫిబ్రవరి 1,మనం న్యూస్:బలిజ భవన్ కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని బలిజ అభ్యుదయ సేవా సమితికి బదలాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు నారా లోకేష్ లను కలిసి కోరనున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. బలిజ భవన్ నిర్మాణానికి తన వంతుగా ఇరవై ఐదు లక్షల రూపాయలను ఆయన ప్రకటించారు. ఆదివారం ఉదయం శిల్పారామంలో జరిగిన బలిజ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన మహా బలిజ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. పుణ్యక్షేత్రమైన తిరుపతిలో బలిజ భవన్ నిర్మాణం ఎంతో అవసరమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. బలిజల అభివృద్ధికి, ఐక్యతకు ఇరవై ఐదు ఏళ్ళుగా బాస్ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన తెలిపారు. బలిజలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# అంబటి రాంబాబు నీ స్థాయి గుర్తుంచుకో..!

- నోరుజారితే నీ ఇల్లు ముట్టడిస్తాం..!
- టిడిపి తిరుపతి రూరల్ అధ్యక్షుడు పెరుమాళ్ల పల్లి ఈశ్వర్ రెడ్డి
- కట్టలు తెంచుకున్న ఆగ్రహం రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం



చంద్రగిరి, ఫిబ్రవరి 1 మనం న్యూస్: అంబటి రాంబాబు నీ స్థాయి గుర్తుంచుకుని మాట్లాడితే మంచిదని టిడిపి తిరుపతి రూరల్ అధ్యక్షుడు పెరుమాళ్ పల్లి ఈశ్వర్ రెడ్డి హెచ్చరించారు. పరిపాలన దక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును దారుణ పదజాలంతో అవమాకరంగా మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు దుస్సాహసాన్ని చంద్రగిరి నియోజకవర్గ మండల అధ్యక్షులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆదివారం చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద తెలుగుతమ్ముళ్ళు రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల లడ్డులో కల్తీకి పాల్పడినట్లు విచారణలో వెలుగుచూసిందన్నారు. ఈ విషయంలో వివరణ ఇచ్చుకోవాలే తప్ప చంద్రబాబును బూతులు తిట్టడం ఏంటని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోమారు ఇటువంటి చర్యలకు పాల్పడితే నీ ఇల్లు ముట్టడించడంతో పాటు తరిమి తరిమి కొడతామని హెచ్చరించారు. ఇంటికి ఒక కార్యకర్త వంతున నీ ఇంటికి వచ్చి రాష్ట్రం నుండి తరిమేస్తామని తేల్చిచెప్పారు. హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే లక్ష్యంగా తిరుమల లడ్డులో కల్తీకి పాల్పడ్డారని దుయ్యబట్టారు. చంద్రబాబు కల్తీపై మాట్లాడితే నీ ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడటం క్షమించరాని నేరమని, నోరు జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి చంద్రగిరి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల, పాకాల మండల అధ్యక్షుడు నాగరాజ నాయుడు, మార్కెట్ యార్డు చైర్మన్ గౌసభాషా, సింగిల్విండో చైర్మన్ రాజులగారి వినోద్కుమార్ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ సర్కారు ధనంజయ రెడ్డి, వీరంగారి రమేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శానంబట్ల తులసిరెడ్డి, వనపాకం క్లస్టర్ ఇన్చార్జ్ మేడసాని కుమార్, పులికంటి మోహన్రెడ్డి, చంద్రగిరి, ఆర్సి పురం, పాకాల మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు: అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలపై టిడిపి చంద్రగిరి మండల అధ్యక్షుడు ముండ్లూరు బాలకృష్ణమూర్తి (ఏజి పల్లి చాల) పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలసి పోలీస్ స్టేషన్కు చేరుకున్న ఆయన ఎస్ఐ రవిప్రకాష్ రెడ్డికి ఫిర్యాదు అందజేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆగమోక్తంగా త్రిశూల స్నానం





- శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో స్వర్ణముఖి నది పుష్కరం కన్నుల పండువగా త్రిశూల స్నానం .

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 01,మనం న్యూస్:ప్రముఖ పుణ్యక్షేత్రమైన విజ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని దేవస్థాన ఆధ్వర్యంలో స్వర్ణముఖి నది నందు ప్రతి 12 ఏళ్లకు ఒకసారి నదులకు పుష్కరాలు నిర్వహిస్తుంటారు. అయితే స్వర్ణముఖినదికి ప్రతి ఏటా పుష్కరం నిర్వహించడం ఆనవాయితీ. ఈ పుష్కరాన్ని ఏటి ఉత్సవం, త్రిశూలస్నానం అని కూడా అంటారు. పుష్కరం సందర్భంగా శాస్త్రోక్తంగా సద్యోముక్తి వ్రతం, చక్రస్నానం, త్రిశూల స్నానం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పంచమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిగాయి. శ్రీ స్వామి, అమ్మవారు, వినాయకస్వామి, సుబ్రమణ్యంస్వామి, చండికేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు స్వర్ణముఖి నదిలో ఘనంగా పుష్కర పూజలు నిర్వహించారు.పూజల కోసం నదిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోనేరు వద్ద వేదపండితులు పంచమూర్తులకు శాస్త్రోక్తంగా సద్యోముక్తి వ్రతం చేశారు. ప్రత్యేక పూజలు అనంతరం త్రిశూలానికి నదిలో స్నానం చేయించారు. మాఘస్నానం నదిపుష్కర విశేషాలను భక్తులకు అర్చకులు వివరించారు.ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు నదిలో పవిత్ర పుణ్యస్నానాలు చేశారు. అనంతరం పట్టణంలో ఉత్సవ మూర్తుల ఊరేగింపు నిర్వహించడమైనది.సదరు కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సభ్యులు కోలా వైశాలి, కొమ్మనబోయిన రజిని, రాఘవయ్య, గోపీనాథ్, Ch. శైలజ, ఆలయ కార్యనిర్వహణాధికారి T. బాపిరెడ్డి దంపతులు, DEO NR కృష్ణారెడ్డి దంపతులు, శ్రీకాళహస్తి DSP నరసింహారావు, శ్రీకాళహస్తి పట్టణ సిఐ ప్రకాష్, ఆలయ వేద పండితులు అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బూతుల పార్టీని ఎన్నికల నుంచి బహిష్కరించాలి

- అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకుల నిరసన



తిరుపతి ఫిబ్రవరి 1 మనం న్యూస్ : తిరుపతి పార్లమెంట్ కమిటీ మరియు తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఇలాంటి బూతులు పార్టీని ఎన్నికల నుంచి బహిష్కరించాలి అనే నినాదంతో కార్యక్రమం చేపట్టి ఏపీజీ&బిసి చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ మాట్లాడుతూ... ఈరోజు రాష్ట్రంలో ఈ వైకాపా ప్రభుత్వం సైకో ప్రభుత్వం.. రాష్ట్రంలో అలజడల సృష్టించాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ , యువ విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక ఈ సైకో గాళ్ళు ఈ విధంగా దుష్ప్రచారాలు చేస్తున్నాయో అని ఈ రోజున చెత్తలో పార్టీని చెత్తబుట్టలో వేయడం జరిగింది ఇలాంటి సైకో ప్రభుత్వం ఎన్నో స్కామ్ లో ఉన్న ఈ ప్రభుత్వం వాటన్నిటిని కప్పిపుచ్చుకోవాలని డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో అయినటువంటి ఈ సైకో ప్రభుత్వం కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి వారి లడ్డూలో కల్తీ, మద్యం లోనూ కల్తీ, ఇవన్నీ కూడా బయటకు వచ్చి ఎక్కడ అరెస్ట్ అవుతారో అనే భయంతో ఈ రోజున ఈ సైకో ప్రభుత్వం ఇటువంటి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఈ రోజున ఈ ఆంబోతు అంబటి రాంబాబు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అయినటువంటి 40 సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్నటువంటి ఒక విజన్ కలిగినటువంటి, ఐదు పర్యాయాలు ముఖ్యమంత్రి గా చేసిన వారిని, నారా చంద్రబాబు నాయుడును అనరాని మాటలు అనిన ఈ సైకో ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో బహిష్కరించాలని ఈ సైకో ప్రభుత్వం యొక్క నాయకుడి చిత్రపటాన్ని ఇటువంటి చెత్త పార్టీని చెత్త బుట్టలో వేయడం జరిగింది. తిరుపతి టీడీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ , రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి , టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం , డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ , బి జి కృష్ణ యాదవ్ , దంపూరి భాస్కర్ యాదవ్ తదితర స్థానిక నాయకులు . మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ,

ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కుమారమ్మ, రాష్ట్ర నాయకురాలు క్లస్టర్ ఇంచార్జ్ వెంకట పుష్పావతి యాదవ్, తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి రేవతి , కార్పొరేటర్ అన్న అనిత, బ్యాంకు శాంతమ్మ , తదితరులు పాల్గొన్నారు .

## కల్తీ కానందుకు సంతోషించాలా?
# ఊరూరా బ్యానర్లు వేసి రచ్చ చేయాలా?

(మొదటి పేజీ తరువాయి)

విచారణజరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. సుదీర్ఘంగా విచారణ జరిపిన జంతువుల కొవ్వు కలవలేదని తేల్చింది. అందుకు సంతోషించాల్సింది పోయి.. ఊరూరా బ్యానర్లు, ఫ్లెక్సీలు వేసి మళ్లీ మళ్లీ అదే ప్రచారం చేయటం మంచిదేనా? కేంద్ర ప్రభుత్వంలో మీరు భాగస్వాములే. అటు వంటి కేంద్రం పరిధిలోని సీబీఐ ఇచ్చిన రిపోర్ట్ బుర్ర లేనిదనా? లేదా.. విచారణకు ఆదేశించిన సుప్రీం కోర్టుకు కూడా బుర్రలేదని చెప్పదలచుకున్నారా? దేశంలోనే అత్యున్నతమైన కేంద్ర పరిశోధన సంస్థ (ఐసీఏఆర్) కల్తీ జరగలేదంటుంటే.. మీరెందుకు కల్తీ జరిగిందని నిర్ధారిస్తున్నారు. కూటమి అనుకూల మీడియా తిరుమల శ్రీవారి కంటే చంద్రబాబుకు ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఇవ్వటం బాధాకరం. కాళ్లకు షూ వేసుకుని పూజలు చేసే చంద్రబాబుకు హిందువుల మనోభావాలు తెలుస్తాయా? దారిలో దేవుని ప్రసాదం ఇచ్చినా.. చెప్పులు తీసి కళ్లకు అద్దుకుని తీసుకునే జగనన్నకు మనోభావాలు తెలుస్తాయా?



ఒక వ్యక్తి మటన్ తినాలని ఏదైనా నాన్ వెజ్ హోటల్ కు వెళితే ఆ హోటల్లో మటన్, బీఫ్ కలుపుతున్నారు అని ఎవరైనా ప్రచారం చేస్తే.. మటన్, బీఫ్ రెండు నాన్ వెజ్ అయినా ఆ వ్యక్తి ఆ హోటల మీద మటన్ లో బీఫ్ కలిపారని అనుమానం కలిగిస్తే.. ఎవరైనా ఆ హోటల్ కు వెళ్తారా? అలాంటిది ఎంతో పవిత్రమైన తిరుమల లడ్డుపై ప్రపంచంలోని కోట్లాది మంది శ్రీవారి భక్తులకు ఆ ప్రసాదంలో జంతువు కొవ్వు కలిసిందని అసత్యాలతో అనుమానం వచ్చేలా కూటమి ప్రభుత్వ పాలకులే పనిగట్టుకుని ఆపకుండా అభియోగాలు, అపవాదాలు మోపుతూ.. ఇంతటి అపచారం చేస్తున్నా ఈ పాలకులను ఏమనాలి? ఇటువంటి పాపాత్ములకు ఆలస్యమైనా ఆదేవదేవుడే సమాధానం చెబుతారు.

**ప్రమాదకర సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు:**

కూటమి ప్రభుత్వంలోని పాలకులు ప్రమాదకర సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. నిన్న అంబటి రాంబాబు, నేడు జోగి రమేష్ ఇళ్లపై దాడి చేసి, దగ్గం చేశారు. ఏపీ గదుల్లో కూర్చొని కూటమి నాయకుల మాటలు విని ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నవారిని, ఈ దాడులను పర్యవేక్షిస్తున్న పోలీసులను భవిష్యత్తులో ఈ కూటమి నాయకులు ఉండరు, రక్షించరు. భవిష్యత్తులో వాళ్లు ఊహించని స్థాయికి ఈ సంప్రదాయం వెళ్తుంది. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్లు పూర్తిగా విఫలమైంది.. నిజాయితీ, నిబద్ధత కలిగిన అధికారులు ఎప్పుడెప్పుడు రాష్ట్రాన్ని వదిలి కేంద్రానికి వెళ్ళిపోదామా అనుకుంటున్నారు. రాష్ట్రాన్ని రావణకాష్టంలా ఈ కూటమి పాలకులు మారుస్తుంటే.. మాజీ మంత్రులకే ఈ రాష్ట్రంలో రక్షణ లేకుంటే, వ్యాపార, పారిశ్రామిక వేత్తలకు ఏమి రక్షణ ఉంటుంది. పెట్టుబడిదారులు రాష్ట్రానికి ఎలా వస్తారు? ఒకప్పుడు ఎవరైనా ట్రైన్ లో వెళ్తున్నప్పుడు బీహార్ లోకి ప్రవేశిస్తే.. కిటికీలు వేసుకోండి అని చెప్పేవారు. అలా ఇప్పుడు ఈ కూటమి పాలనలో దేశంలో ఎక్కడి నుంచి అయినా ట్రైన్ ఆంధ్రప్రదేశ్ లోకి ప్రవేశిస్తే.. ఏపీ వస్తోంది, కిటికీలు మూసేసుకోండి అని భయపడే పరిస్థితికి ఈ పాలకులు తీసుకొచ్చారు. ఆంధ్రని అధోగతి పాలుచేస్తున్నారు. అని మాజీ ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరోపించారు.

## ఏపీడబ్ల్యూజెఫ్ అన్నమయ్య జిల్లా కన్వీనర్ గా మదనపల్లె టీవీ-5రిపోర్టర్ జి.రమేష్ రాయల్



మదనపల్లి, జనవరి 31,మనం న్యూస్: మదనపల్లెలో ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపీ డబ్ల్యూ జి ఎఫ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జి.రమేష్ రాయల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జిల్లా కన్వీనర్ G.రమేష్ రాయల్ (టీవీ5), కో కన్వీనర్లుగా ఎన్. చంద్ర (ప్రజాశక్తి) మదనపల్లె, ఎన్. రవీంద్ర (కురుక్షేత్రం) మదనపల్లె, జి. గిరి శేఖర్ (ఆంధ్రజ్యోతి) పుంగనూరు, ఎల్. నాగరాజు (వార్త) పుంగనూరు, ఎం శ్రీనివాసులు నాయుడు (నేటి ఆయుధం) పీలేరు, బి. వెంకట్రమణ (నేటి మనదేశం) పీలేరు, జి. శివప్రసాద్ (స్వతంత్రటీవీ) రాయచోటి, సి. రామకృష్ణా రెడ్డి తంబళ్లపల్లె లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ అసోసియేషన్ (ఏపీ బీజేపీ) ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్లుగా వి. రెడ్డి ప్రసాద్ (ఎన్టీవి) మదనపల్లి. ఎస్. రమేష్ రాజు (హెచ్.ఎంటీవీ) లను ఎన్నుకున్నారు. ఫిబ్రవరి నెలలో జిల్లా మహాసభలు, ఎన్నికలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించిందని కన్వీనర్ గా ఎన్నికైన రమేష్ రాయల్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవ వేడుకలు



వి కోట ఫిబ్రవరి 1 మనం న్యూస్:వి.కోట పట్టణములో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవ మూర్తులుగా రథోత్సవం కొలువుతీరిన శ్రీ వేణుగోపాల స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు భక్తులకు మహా మంగళ హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 250 కేజీలా పైనాపిల్స్ అలంకరణ ఆకర్షణగా నిలిచింది. పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి భక్తి శ్రద్ధలతో తమ కోరికలు నెరవేరాలని కోరుకున్నారు. ఎంతో ఉత్సాహంగా భక్తులు రథాన్ని లాగి వారి భక్తి భావాన్ని చాటుకున్నారు. పట్టణ పురవీధులలో గోవింద నామస్మరణ మారుమోగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవ వేడుకలు పట్టాకుల కుటుంబ సభ్యులచే నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

## ఘనంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా జన్మదినవేడుకలు

- వాడ వాడల కేక్ కటింగ్ లు, అన్నదానాలు చేసిన అభిమానులు, అనుచరులు



మదనపల్లి, ఫిబ్రవరి 1,మనం న్యూస్ : మదనపల్లె నియోజకవర్గంలో జననేతగా తనకంటూ ఓ ఇమేజ్ సృష్టించుకోవడమే కాదు...లక్షలాది ప్రజల గుండెల్లో మా అన్న అంటూ ఆత్మీయతను సంపాదించుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఫిబ్రవరి 1న ఆయన జన్మదినం సందర్భంగా మదనపల్లి చరిత్రలో ఏ రాజకీయ నాయకుడికి దక్కని విధంగా వాడవాడల కేక్ కటింగ్ లు, అన్నదానాలు టీడీపీ నాయకులు, అభిమానులు ఘనంగా ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, ప్రధాన కార్యదర్శి, నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్, ఎస్ ఆర్ షంషీర్, రఘుపతినాయుడు, జేసీబీ మధు, గిరీష్, నాగూర్ వలి, టీడీపీ నాయకులు కార్యకర్తలు, పలువురు పట్టణ ప్రముఖులు ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిసివై పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎద్దుల హరిబాబు యాదవ్ ను నియమించన బోడె రామచంద్ర యాదవ్.



చౌడేపల్లి ఫిబ్రవరి 1 మనం న్యూస్: భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గ కన్వీనర్ గా చౌడేపల్లి మండలం 29ఏ చింతామకులపల్లికి చెందిన ఎద్దుల హరిబాబు యాదవ్ ను నియమించారు. నియోజకవర్గంలో ఆయనకున్న అంకితభావాన్ని ప్రజా సమస్యలపై పోరాడే పట్టిమను గుర్తించిన బిసివై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ బాధ్యతను అప్పగించారు. ఈ నియామకం పట్ల హరిబాబు హర్షం వ్యక్తం చేశారు. తనకు ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత శ్రీ రామచంద్ర యాదవ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పుంగనూరు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి, ప్రజల గొంతుకగా నిలుస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన హరిబాబు యాదవ్ అన్నారు పుంగనూరు నియోజకవర్గ బీసీవై పార్టీ ఇన్చార్జిగా నియమితులైన హరిబాబును పలువురు అభినందించారు

## గరువాహనంపై ఊరేగిన శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి



చంద్రగిరి, ఫిబ్రవరి 1 న్యూస్ :చంద్రగిరి మండలం,శ్రీ నివాసమంగాపురం శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఆదివారం పౌర్ణమి నక్షత్రం పురస్కరించుకొని గరుడ వాహనంపై భూదేవి శ్రీదేవి సమేతంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారు బంగారు తిరుచ్చి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు స్వామివారిని సుప్రభాత సేవతో మేలుకొలుపు,ఆస్థానం పంచాంగ శ్రవణం,తోమాల, సహస్రనామార్చన సేవలు నిర్వహించారు.సాయంకాలం గరుడ వాహనంపై కళ్యాణ వెంకటేశ్వర స్వామిని వారిని ప్రత్యేకించి అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగించగా భక్తులు పెద్ద సంఖ్యలో కర్పూర నీరాజనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి టీటీడీ సంయుక్త కార్యనిర్వహణ అధికారి డాక్టర్ ఎ.శరత్ (ఐఏఎస్, హెల్త్ ఎడ్యుకేషన్), ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్ రాజ్ కుమార్, టెంపుల్ ఇన్స్పెక్టర్ ముని కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ ఆనంబట్టు ధన శేఖర్, అర్చకులు పార్థసారథి స్వామి, నారాయణచార్యులు స్వామి, టెంపుల్ జమేదర్ సుందర్ వేల్ మరియు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## వైభవంగా ముగిసిన శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాలు



తిరుపతి(టిటిడి), ఫిబ్రవరి 1,మనం న్యూస్ : తిరుపతి శ్రీ గోవింద రాజ స్వామివారి ఆలయ పుష్కరిణిలో ఏడు రోజుల పాటు జరిగిన స్వామివారి తెప్పోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంత రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు తెప్పలపై ఏడు చుట్లు తిరిగి భ క్తుల ను క టాక్షించారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు ద ర్శ నం ఇవ్వ నున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్ర చార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో తిరుమ ల పెద్ద జీయ్య ర్ స్వామి, చిన్న జీయ్య ర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో నారాయణ చౌదరి,, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గోవిందపాళ్యం సమీపంలో ఘోర ప్రమాదం.. తాత, మనవడు మృతి

పుత్తూరు, ఫిబ్రవరి 01 : మనం న్యూస్ పుత్తూరు పట్టణానికి అనుసంధానమైన గోవిందపాళ్యం సమీపంలోని తిరుపతి–చెన్నై జాతీయ రహదారిపై ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు లేకపోవడం మరోసారి ప్రాణాలు తీసింది. జనాభా, వాహనాల రాకపోకలు విపరీతంగా పెరిగినా రోడ్డు భద్రత చర్యలు చేపట్టడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.ఆదివారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కళాప్పన్ (65), ఆయన మనవడు విజయన్ (32) జంక్షన్ వద్ద రహదారి క్రాస్ చేస్తుండగా వేగంగా వచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కళాప్పన్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన విజయన్ ను పుత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించగా, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు.ఈ ప్రాంతంలో ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నా సంబంధిత శాఖలు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, రోడ్డు భద్రత చర్యలు తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## జూలుగంటి వారి ఆధ్వర్యంలో మాఘ పౌర్ణమి గిరి ప్రదక్షిణ కార్యక్రమం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 01,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వరుని ఆలయమునకు గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని జూలుగంటి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గండకి నది నందు లభ్యమైన బాణా శివలింగమునకు భక్తులం దరితో పాలాభిషేకాన్ని చేయించారు. జూలుగంటి మురళి మాట్లాడుతూ మాఘ పౌర్ణమి సందర్భంగా భక్తులకు రెండు మినీ బస్సులను ఏర్పాటు చేసి వారికి విభూది, కుంకుమ, బిల్వపత్రము, గరిక అందజేశారు.తదుపరి వారి చేతులుమీదుగా ప్రసాదాల వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమాన్ని గత పది సంవత్సరాలుగా చేస్తున్న జూలుగంటి మురళిని వారి కుటుంబ సభ్యులను కృతజ్ఞతలను తెలియజేశారు.

## వైయస్సార్సీపి పార్టీ స్టేట్ గ్రీవెన్స్ సెల్ జాయింట్ సెక్రటరీగా కంచి గురవయ్య



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 01,మనం న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ గ్రీవెన్స్ సెల్ జాయింట్ సెక్రెటరీగా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన కంచి గురవయ్యను నియమిస్తూ ఆ పార్టీ ఉత్తర్వులను జారీ చేసింది.కంచి గురవయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి బాధ్యతను ఇవ్వడానికి కృషి చేసిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పూర్తి ఆత్మవిశ్వాసంతో పార్టీ కోసం పాటుపడతానని పార్టీ అభివృద్ధికి ముందుండి తోడ్పడుతానని తెలిపారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళము అందజేత



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 01,మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానముచే అత్యంత వైభవంగా నిర్వహించబడుచున్న నిత్యాన్నదాన పథకానికిహైదరాబాదు షేర్ లింగంపల్లి వాస్తవ్యులు కల్వకుంట్ల నర్సింగారావు రూ.1,00,000/- లు ఆలయ అధికారు లకు విరాళంగా అందజేసియున్నారు.ఆలయ అధికారులు వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏఈఓ మోహన్ పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లాలో ఒక నెల రోజుల పాటు 01-02-2026 నుండి 28-02-2026 వరకు 30 పోలీస్ చట్టం అమలు.

- ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్



తిరుపతి,ఫిబ్రవరి 1,మనం న్యూస్:తిరుపతిజిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు ఒకే సమయంలో లేదా ఒకే ప్రదేశంలో ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించే అవకాశాల వల్ల శాంతి భద్రతలకు భంగం కలిగే పరిస్థితులు ఏర్పడే అవకాశమున్నందున, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ ఉత్తర్వుల ప్రకారం, 01-02-2026 నుండి 28-02-2026 వరకు (ఒక నెల కాలవ్యవధి) తిరుపతి జిల్లా పరిధిలో ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించడంపై నియంత్రణలు అమల్లో ఉంటాయి.ప్రజా ప్రదేశాల్లో ఏదైనా సభ లేదా ఊరేగింపు నిర్వహించదలచిన పక్షంలో, ముందస్తుగా సంబంధిత అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది. దరఖాస్తులో సభ/ర్యాలీ నిర్వహించే ప్రదేశం, సమయం తదితర వివరాలు స్పష్టంగా పేర్కొనాలి.పరిస్థితులనుబట్టి మంజూరు చేసిన అనుమతిని ఎప్పుడైనా రద్దు చేసే హక్కు పోలీసు శాఖకు ఉంటుంది.అయితే, వివాహాలు, అంత్యక్రియలు మరియు వాటికి సంబంధించిన కార్యక్రమాలకు ఈ ఉత్తర్వులు వర్తించవు.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై పోలీస్ యాక్ట్ – 1861 మరియు ఇతర వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ప్రజలు, సంఘాలు, సంస్థలు ఈ ఉత్తర్వులను గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని కోరడమైనది.

## శక్తి స్వరూపిణికి పూజలు

- ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తామని ఎస్ సి వి హామీ



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 01,మనం న్యూస్: శ్రీకాళహస్తి రాజీవ్ నగర్ టైలర్స్ కాలనీ సమీపంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ కాళికా పరాశక్తి అమ్మవారికి మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. ప్రముఖ సంఖ్యాశాస్త్ర జ్యోతిష్యులు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజాది కార్యక్రమాలకు మాజీ శాసనసభ్యులు ఎస్ సీ వి నాయుడు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. దర్శన అనంతరం అర్చకులు ఎస్ సి వి నాయుడు ను సత్కరించి ఆశీర్వాదం చేశారు. అమ్మవారి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తామని ఎస్ సి వి నాయుడు హామీ ఇచ్చారు.శక్తి స్వరూపిణి శ్రీ కాళికా పరాశక్తి అమ్మవారిని దర్శించుకుని సాంప్రదాయ పద్ధతిలో మొక్కులు చెల్లిస్తే ప్రధానంగా కీళ్ల నొప్పులు వంటి అనారోగ్య సమస్యలు వెంటనే నయమవుతున్నాయని స్థానిక భక్తులు చెబుతున్నారు. అమ్మవారిపై భక్తి తో అనారోగ్య సమస్యలు ఉన్న వారు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లిస్తున్నారు.స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారికి విశేష పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




## జిల్లాలో ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించాలని మాజీ సైనికులు

- రాజకీయ నేతలు కాలక్టర్ అనుమతించిన వినని వి ఆర్ ఒ
- ప్రభుత్వానికి మాజీ సైనికులు విజ్ఞప్తి

తిరుపతి పిబ్రవరి 1 మనం న్యూస్ : తిరుపతి జిల్లాలో మాజీ సైనికుల ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించేందుకు ముఖ్యమంత్రి మొదలు రాష్ట్ర మంత్రులు స్థానిక నాయకులు జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించిన స్థానిక వీఆర్వో వినకపోవడంపై మీడియాను ఆశ్రయిస్తున్నామని తమ ద్వారా అధికారుల స్పందించి వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించాలని మాజీ సైనికులు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లాలో ఆర్మీ,నేవీ, ఎయిర్ఫోర్స్ కు చెందిన మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యులతో కలిసి సుమారు 15200 మంది ఉన్నారని, ఇప్పటివరకు జిల్లాలో సైనికుల ఆరోగ్య కేంద్రం, సొంత భవనం కోసం సరైన స్థలం కేటాయించకపోవడం ఏంటి అని శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు మనోహర్ రెడ్డి చెప్పారు.పది సంవత్సరాలగా ప్రజాప్రతినిధులు,అధికారుకువిన్నవించినప్పటికీ ఎలాంటి పరిష్కారం లభించలేదన్నారు.గత ప్రభుత్వంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి కి అర్జీలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి, సంక్రాంతి పండగ సందర్భంగా నారావారిపల్లి లో ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడుకి వినతి పత్రం అందజేశామని అన్నారు. కలెక్టర్ ద్వారా మంగళం రెవిన్యూ గ్రామంలో 90 సెంట్లు భూమిని కేటాయించబడిందని, ఆ భూమికి సంబంధించి రెవెన్యూ డివిజన్ అధికారి, మంగళం గ్రామపంచాయతీ నుండి తీర్మానం కోరగా తీర్మానం నెంబర్ 142 ద్వారా గ్రామపంచాయతీ తిరస్కరించడం జరిగిందని చెప్పారు.మాజీ సైనికుల మనోభావాలు దెబ్బతిని, వారి ధైర్యాన్ని నిర్వీర్యం చేసే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. సమావేశంలో ఉపాధ్యక్షులు పి.ఆనంద రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఎస్. గోపాల్, ఎల్.లీలా కృష్ణ, కమిటీ సభ్యులు వి అమూల్ నాయుడు, జి జయప్రకాష్ రెడ్డి, ఆర్ రమేష్ నాయుడు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## సామాన్యుడిని పట్టించుకోని బడ్జెట్ - సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి

- ఆంధ్రప్రదేశ్ కు మొండి చేయి



తిరుపతి పిబ్రవరి 1 మనం న్యూస్ : 2026-27 సంవత్సరానికి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ సామాన్యుడికి ఏ రకంగాను మేలు చేసేది కాదని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి వ్యాఖ్యానించారు. బడ్జెట్ లో కార్మికులు, కష్టజీవులు, స్కీం వర్కర్లు తదితరుల గురించి వారి సమస్యల గురించి ప్రస్తావన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 12వ తేదీన పెద్ద ఎత్తున కోట్లాదిమంది సమ్మె చేపడుతున్న నేపథ్యంలో వారి సమస్యలను బడ్జెట్లో ప్రస్తావించకపోవడం దారుణమని విమర్శించారు. రూ. 26 వేల వేతనం ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తుండగా దాని గురించి ప్రస్తావన లేదని అన్నారు. కృత్రిమ మేధ కారణంగా ఎదురయ్యే నిరుద్యోగ సమస్య గురించి గానీ, దేశాన్ని వివిధ సంక్షోభ సందర్భాల్లో గట్టెక్కిస్తున్న ఉపాధి హామీ పథకం గురించి గానీ, ధరల పెరుగుదల, అవినీతి, రూపాయి విలువ పతనం, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు తదితర అంశాలు ప్రస్తావన లేకపోవడం.... సామాన్యుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా ఆయన అభివర్ణించారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి జనం అల్లాడిపోతుంటే వారి శక్తి పెంచడానికి తోడ్పడే చర్యలు బడ్జెట్లో లేవని అన్నారు. పన్ను ఎగవేతదారులకు జైలు శిక్ష నుంచి మినహాయింపు ప్రకటించడం ద్వారా ఈ ప్రభుత్వం ఎవరి పక్షమో స్పష్టమవుతుందని అన్నారు. నిర్మలా సీతారామన్ బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని కందారపు మురళి వ్యాఖ్యానించారు. విభజన చట్టంలో పేర్కొనబడిన జాతీయ విద్యా సంస్థలకు నిధుల కేటాయింపు విషయంలో విశాఖ రైల్వే జోన్, విశాఖ ఉక్కు, దుగరాజపట్నం, వైజాగ్, విజయవాడ మెట్రోలు, ఎయిమ్స్ లాంటి సంస్థలు వెనుకబడిన జిల్లాలకు ఆర్థిక సాయం, అమరావతి రాజధాని కి నిధుల కేటాయింపు, పోలవరం కు నిధుల కేటాయింపు విషయాలలో పూర్తి అన్యాయంగా వ్యవహరించిందని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు పూర్తికి రెండు లక్షల కోట్ల రూపాయలు అవసరమై ఉండగా వాటి గురించి బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం విచారకరమని కందారపు మురళి అన్నారు. మొత్తంగా బడ్జెట్ సామాన్యుడికి తీవ్ర నిరాశను కలిగించేదని, కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్ గా కందారపు మురళి అభివర్ణించారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబుకు వ్యతిరేకంగా తీవ్ర నిరసన.

కురబలకోట, ఫిబ్రవరి 01,మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి. సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో వైసీపీ నేత అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.నారా చంద్రబాబు నాయుడిని దుర్భాషలాడిన అంబటి రాంబాబును ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో సహించరని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో హద్దులు దాటిన వ్యాఖ్యలు సరికాదని, నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం తగదని అన్నారు.నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన చంద్రబాబు నాయుడు ఎప్పుడూ సంస్కారం, గౌరవం పాటించారని పేర్కొన్న ఆయన, సోషల్ మీడియాలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకున్న ఘనత కూడా చంద్రబాబుదేనని గుర్తుచేశారు. వైఎస్ భారతి రెడ్డిని సోషల్ మీడియాలో దూషిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుని అరెస్టు చేపించిన ఘనత నారాచంద్రబాబునాయుడు దేనిని పేర్కొన్నారు.కల్తీ నెయ్యి వ్యవహారం బయటపడటంతో దానిని కప్పిపుచ్చేందుకు వైసీపీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని పి.సురేంద్ర యాదవ్ విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఖాదర్ ఖాన్,పార్లమెంటు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అయూబ్ బాషా, పార్లమెంటు వైస్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయుబ్రహణ కార్యదర్శి ప్రభాకర్, మాజీ సర్పంచ్ రుద్ర బాలకృష్ణ,డి ర్ వెంకటరమణారెడ్డి,దాము రెడ్డి, నజీబ్ మరియు టీడీపీ నాయకులు కార్యకర్త లు పాల్గొన్నారు.

# అంబటి బరితెగింపు వాక్యాలు మానుకో.

## తవణంపల్లి టిడిపి నేతలు.



బంగారుపాళ్యం తవణంపల్లి ఫిబ్రవరి 1 మనం న్యూస్ 24: పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని తవణంపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అనుచిత వాక్యాలు చేసిన అంబటి రాంబాబుకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బహిరంగా నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి కి క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో తెలుగు తమ్ముళ్లు అంబటి ఫోటోలు ప్రదర్శిస్తూ, దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ అంబటి రాంబాబు మాట్లాడిన దురుసు వాక్యాలపై తీవ్రంగా ఖండించారు. అనంతరం టిడిపి శ్రేణులు క్లస్టర్ ఇన్చార్జి మోహన్ నాయుడు, ప్రవీణ్ కుమార్, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ అధ్యక్షులు భాస్కర్ నాయుడు, మాజీ అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్,మండల మహిళ అధ్యక్షురాలు పుణ్య సముద్రం చిట్టెమ్మ, ఎస్సీ సెల్ బొజ్జయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు వినాయక, పలువురు మాట్లాడుతూ సీనియర్ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు పై అనుచిత వాక్యాలు చేయడం అంబటికి సరికాదని, సిగ్గుచేటని గతంలో కూడా అసెంబ్లీలో నారా భువనేశ్వరి పై అణుచితల వాక్యాలు చేయడం సరికాదని ఇలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారని గూటు గా ప్రశ్నించారు. అనంతరం టిడిపి శ్రేణులు అంబటి రాంబాబు డౌన్ డౌన్ అంటూ నిదానాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్గం చేశారు. మరలా ఇలాంటి బూతులు మాట్లాడితే ఒప్పుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు అర్ధగిరి బోర్డు మెంబర్ వినాయక, మాజీ ప్రధాన కార్యదర్శి మధు, సింగల్ విండో డైరెక్టర్ మిట్టపల్లి మునిరత్నం, అరగొండ సింగిల్ విండో చైర్మన్ రంజిత్ రెడ్డి, తవణంపల్లి ఉపసర్పంచ్ మనీ, వేలుశెట్టి, దినకర్ నాయుడు, శరవణ కుమార్, తవణంపల్లి మండల టిడిపి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.